నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం | 23 డిసెంబర్ 2023 | పేజీలు 8

వైభవంగా గజవాహనంపై

## శ్రీ మద్దిలేటయ్య ఊరేగింపు



**బేతంచెర్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలిసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటయ్య ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారికి విశ్వాక్సేనారాధన పుణ్యాహవచనం, సహస్ర తులసీదళార్చన, స్నాపన తిరుమంజనం, విశేషపుష్పాలం కారణ సేవలో శ్రీ స్వామి అమ్మవారికి ఆలయ వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో ఆలయ చైర్మన్ బి. సీతారామ చంద్రుడు, ఆలయ ఈవో డి. పాండురంగారెడ్డిలు, కమిటీ సభ్యులు మిగతా 2లో

అధికారం కోసం

తోడు దొంగలు వస్తున్నారు...

## జాగ్రత్త..!



. సభలో మాట్లాడుతున్న మంత్రి

- 2014-19 వరకు బాబుది స్కాముల పాలన
- అధికారంలోకి వచ్చిన నాటి నుండి జగనన్నది సంక్షేమ పాలన
- 2024లో మళ్లీ జగనే సీఎం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైకాపా పెద్దపీట
- బాబు పాలనలో దత్తపుత్రుడి బాగోగులు, కార్యకర్తలకే దోపిడి

**ఎమ్మిగనూరు ప్రతినిధి/ టౌన్, మేజర్‌న్యూస్ :** స్కాముల కేసుల్లో అడ్డంగా జైలుకు వెళ్లి వచ్చిన చంద్రబాబు.. ఫ్యాకేజీకి అలవాటు పడ్డ దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ తోడు దొంగలుగా రాష్ట్ర ప్రజలను మరోసారి దోచుకునేందుకు వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ, వారి మాటలను నమ్మవద్దు.. 2014 నుండి 2019 వరకు పాలించిన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖా మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీలు గోరంట్ల మాధవు, సంజీవ్ కుమార్, తిరుపతి ఎంపీ గురుమూర్తిలు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరులో సామాజిక సాధికార బస్సు యాత్ర ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బి.వై రామయ్య అధ్యక్షతన జరిగిన మిగతా 7లో

- రూ.3వేల కోట్లతో శ్రీశైలం-పెద్దదోర్నాల నేషనల్ హైవేపై 765 పనులు
- లింగాలగట్టు-శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ మధ్య రూ.300 కోట్లతో ఐకానిక్ బ్రిడ్జి
- నల్లమల అడవుల్లోని వన్య ప్రాణులకు ఆటంకం కలగకుండా ఓవర్ పాస్, అండర్ పాస్‌లు
- నేషనల్ హైవే అధికారులకు ప్రతిపాదనలు పంపిన అటవీశాఖ అధికారులు
- ఇప్పటికే పూర్తైన డిపరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం సర్వే






రహదారులపై నిర్మించనున్న ఓవర్ పాస్ (ఊహా చిత్రం)

నల్లమల కొండలపై

## నేషనల్ హైవే..!

చుట్టూ నల్లమల దట్టమైన కొండలు..ఇరుకు దారులు.. అడుగడుగునా మూల మలుపులు.. భారీగా వాహనాల రాకపోకలతో గంటల తరబడి ట్రాఫిక్ జాం..శ్రీశైలం వెళ్లే భక్తులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు... వేగంగా వెళ్తున్న వాహనాల కింద పడి ప్రాణాలు కోల్పో తున్న వణ్యప్రాణులు.. ప్రకాశం జిల్లా పెద్దార వీడు మండలం కుంట నుంచి హైదరాబాద్ మహానగరానికి నిర్మిస్తున్న 765 జాతీయ రహదారితో వీటన్నింటికీ తెరపడనుంది. విశాలమైన రహదారులతో సౌకర్యవంతమైన ప్రయాణాలు సాగించే రోజులు చేరువ కానున్నాయి. రూ.300 కోట్లతో ఐకానిక్ వంతెన, వన్యప్రాణులు సురక్షితంగా రోడ్లు దాటేందుకు అండర్ పాస్,ఓవర్ పాస్ లు ఏర్పాటు కానున్నాయి. నల్లమల కొండల మీదుగా సాగే నేషనల్ హైవే రహదారిపై సూర్య ప్రత్యేక కథనం

మిగతా 2లో

క్రైస్తవుల ఆస్తుల

అన్యాక్రాంతంపై

## చర్చకు సిద్ధం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో క్రైస్తవుల ఆస్తులను ఎవరు ఆక్రమించి అమ్ముకున్నారో నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ప్రకటించారు. చంద్రబాబుకు దమ్ముంటే తమతో వస్తే టీడీపీ నేతలు కొల్లగొట్టిన క్రైస్తవ ఆస్తులను చూపుతామని సవాల్ విసిరారు. ఈ విషయంలో ఎప్పుడు, ఎక్కడకు రమ్మన్నా వచ్చి బహిరంగంగా చర్చించడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో క్రైస్తవులకు సంబంధించిన 7లక్షల కోట్ల రూపాయల ఆస్తులను ఆక్రమించుకోవడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారంటూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆరోపించిన నేపథ్యంలో శుక్రవారం కర్నూలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడారు. క్రైస్తవుల ఆస్తులను ఆక్రమించి అమ్ముకున్నది చంద్రబాబు, ఆయన అనుచరులేనన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగిన వాళ్లు కూడా క్రైస్తవుల ఆస్తులను అన్యాక్రాంతం చేసి అమ్ముకున్నారని మిగతా 2లో



మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున




శ్రీశైలంలో మల్లన్నకు

## వైభవంగా ఊయల సేవ

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** లోక కళ్యాణం కోసం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున శ్రీస్వామి, అమ్మవార్లకు శుక్రవారం రాత్రి ఊయల సేవను వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం,పౌర్ణమి,మూల నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించి మహా గణపతి పూజ అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించి తరువాత చివరగా ఊయలసేవ జరిపించారు. ఊయలసేవను పురస్కరించుకుని మిగతా 2లో



# నల్లమల కొండలపై నేషనల్ హైవే..!

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

హైదరాబాద్ మహానగరం నుంచి ప్రకాశం జిల్లా, మార్కాపురం డివిజన్,పెద్దారవీడు మండలం కుంట వరకు 765 నేషనల్ హైవే నిర్మించనున్నారు. తెలంగాణ పరిధిలో హైదరాబాదు నుంచి ఇప్పటికే రోడ్డు పనులు పూర్తి కానున్నాయి.తెలంగాణ సరిహద్దు పాతాళ గంగ మీదుగా ఆంధ్రప్రదేశ్,నంద్యాల జిల్లా సరిహద్దు శ్రీశైలం డ్యాం దిగువన గల లింగాలగట్టు నుంచి కుంట వరకూ రెండు ప్యాకేజీలుగా హైవే నిర్మించనున్నారు.రూ.3 వేల కోట్లతో తెలంగాణ ప్రాంతం నుంచి పెద్దదోర్నాల గణపతి చెక్ పోస్టు వరకు ఒకటో ప్యాకేజీ,రూ.400 కోట్లతో గణపతి చెక్ పోస్టు నుంచి కుంట వరకు మరో ప్యాకేజీగా విభజించారు.ఈ మేరకు కుంట నుంచి పెద్దదోర్నాల గణపతి చెక్పోస్టు వరకు ప్యాకేజిలో భాగంగా రోడ్డు విస్తరణకు సంబంధించిన నష్ట పరిహారం నగదును కొంత మంది రైతులకు అందజేసినట్లు తెలుస్తోంది.ఈ నేషనల్ హైవేకు సంబంధించిన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా,జనవరి నుంచి పనులు మొదలు కాబోతున్నాయి. ఈ క్రమంలో శ్రీశైలం,పెద్దదోర్నాల మార్గంలోని దట్టమైన నల్లమల అభయారణ్య ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం నేషనల్ హైవే అథారిటీ చేసిన డీజీపీఎస్ సర్వేలో కొద్దిపాటి మార్పులు చేయాలంటూ ఆటవీశాఖ అధికారులు నేషనల్ హైవే అధికారులకు సూచనలు చేశారు.అటవీ ప్రాంతంలో ప్రస్తుతం రోడ్డు ఉన్న మార్గంలోనే రోడ్డు విస్తరించేలా సర్వే చేయాలంటూ సూచించారు.నేషనల్ హైవే అధికారులు చేసిన సర్వేలో కొన్ని మలుపుల ప్రాంతాలను తప్పించి నేరుగా రోడ్డు వేసేలా సర్వే చేశారని, దీని వల్ల చిన్నారుట్లతో సహా మరి కొన్ని గిరిజనగూడేల అస్తిత్వం దెబ్బతినేలా సర్వే ఉందని అటవీశాఖ అధికారులు అభిప్రాయపడ్డారు.దీంతో పాటు



ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ వంతెన (ఊహా చిత్రం)

అప్పటి బ్రిటీష్ హయాంలో వున్న గెజిట్ ప్రకారం జంతువులు, ఎడ్లబండ్లు,మనుషుల సంచారానికి సంబంధించి పాత దారులకు విధివిధానాలు ఉన్నాయని, అయితే హైవే ఆథారిటీ నిర్వహించిన సర్వే రైట్ టు వే కాదంటూ అభ్యంతరం వ్యక్తం చేయటంతో అధికారులు ఆ ప్రాంతాల వరకు కొత్తగా సర్వే నిర్వహించి అధికారులకు పంపనున్నారు.

**శ్రీశైలం ప్రాజెక్టు కాలనీపై**
**రూ.300 కోట్లతో ఐకానిక్ బ్రిడ్జి**

లింగాలగట్టు నుంచి శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ ప్రాంతం వరకు రూ.300 కోట్లతో ప్రత్యేకంగా ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.సుమారు 1772 మీటర్ల ఎత్తులో 450 మీటర్ల పొడవుతో ఆకర్షణీయమైన బ్రిడ్జిని నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది.ఈ బ్రిడ్జ్ ఏర్పాటుతో తెలంగాణ ప్రాంతం నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ కాలనీ వరకు దాదాపు 13 కిలోమీటర్ల దూరం తగ్గనుంది.దీంతో పాటు డ్యాం ప్రాంతంలో ఎన్నో మలుపుల్లో ప్రమా దకరమైన ప్రయాణానికి చెక్ పెట్టే అవకాశం ఉంది.ఈ రహదారిలో



అండర్ పాస్ గుండా అడవిని దాటుతున్న పెద్దపులి (ఊహా చిత్రం)

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీకి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినా కొన్ని కారణాల వలనబైపాస్ రోడ్డు మార్గాన్ని విరమించుకుని శ్రీశైలం ప్రాజెక్ట్ కాలనీ గుండానే నేషనల్ హైవే ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

**అండర్, ఓవర్ పాస్ లకు**
**ఏర్పాటుకు ప్రతిపాదనలు**

ద్వాదశ జ్యోతిర్లింగం,అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల క్షేత్రానికి భక్తుల రద్దీ రోజురోజుకు క్రమంగా పెరుగుతుంది.రెండు తెలుగు రాష్ట్రాల తోపాటు ఇతర రాష్ట్రాల భక్తుల అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.దీంతో శ్రీశైల మల్లన్న భక్తులు,యాత్రికులు సౌకర్యవంతమైన ప్రయాణాలతో పాటు,నల్లమల అభయారణ్యంలో స్వేచ్ఛగా సంచరించే వన్యప్రాణులు వేగంగా ప్రయాణించే వాహనాల దాటికి ప్రమాదాలకు గురికాకుండా ఉండేలా ఆటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకోసం సరికొత్తగా నల్లమల అభయారణ్యంలో జంతువులు స్వేచ్ఛగా రోడ్డుకు ఓ వైపు నుంచి మరో వైపునకు వెళ్లేలా 18 ప్రాంతాల్లో అండర్ పాస్ లు,ఓవర్ పాస్ లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే ఆథారిటీ అధికారులకు ప్రతిపాదనలు పంపించారు. దీని వల్ల కొన్ని ప్రాంతాల్లో రహదారికి పైభాగంలో ఏర్పాటు చేసే వంతెన(ఓవర్ పాస్)లు, మరి కొన్ని ప్రాంతాల్లో రోడ్డుకు కింద భాగాన ఏర్పాటు చేసే బ్రిడ్జి (అండర్ పాస్)ల ద్వారా వన్యప్రాణులు స్వేచ్ఛగా సంచరించే వీలుంటుంది. తద్వారా వన్యప్రాణులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా గమ్య స్థానాలకు చేరే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**నల్లమల అభయారణ్య ప్రాంతంలో**
**కొన్ని ప్రతిపాదనలు చేశాం**



హైదరాబాద్ మహానగరం నుండి నిర్మించ తలపెట్టిన 765 నేషనల్ హైవే రోడ్డు మార్గానికి సంబంధించి నల్లమల అభయారణ్య ప్రాంతంలో కొన్ని ప్రతిపాదనలు చేశాం.దట్టమైన అభయారణ్య ప్రాంతంలో సుమారు 18 ప్రాంతాల్లో ఓవర్ పాస్, అండర్ పాస్ ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించాం.దీని వల్ల వన్యప్రాణుల సంచారానికి ఎటువం టి ఇబ్బందులు ఉండవు. ఆటవీశాఖ అభ్యంతరాలు తొలగితే రోడ్డు నిర్మాణానికి ఎటువంటి అభ్యంతరాలు ఉండవు. నంద్యాల, ప్రకాశం జిల్లాల అటవీశాఖ పరిధిలో ఈ నేషనల్ హైవే సాగుతుంది

**-విశ్వేశ్వరరావు, ఫారెస్టు రేంజ్ అధికారి,**
**పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)**



## వైభవంగా గజవాహనంపై శ్రీ మద్దిలేటయ్య ఊరేగింపు

**(మొదటిపేజీ తరువాయి)**

పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం శ్రీ స్వామివారిని ఆలయ పురవీధుల్లో గజ వాహనంపై వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. రాత్రి భక్తుల కాలక్షేపం నిమిత్తం సాంస్కృతిక కార్యక్రమాలైనా శ్రీ లక్ష్మీనరసింహ నాట్య కళామండలి కర్నూలు వారిచే శ్రీకృష్ణ తులాభారం అలక సీను, భక్త చింతామణి పూర్తి నాటకము నిర్వహించారు.

**హెూరాహెూరీగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు, జిల్లాస్తాయి కబడ్డీ పోటీలు ప్రారంభం**

ముక్కోటి ఏకాదశి మహెూత్సవాల సందర్భంగా ఆలయ ఆవరణంలో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభమయ్యాయి. బండలాగుడు పోటీలను ఆలయ చైర్మన్ బి సీతారామ చంద్రుడు, ఆలయ ఈవో డి పాండురంగారెడ్డి లో ప్రారంభించారు. బండలాగుడు పోటీలకు వివిధ జిల్లాల నుండి 15 జతల వృషభరాజములు పోటీలో పాల్గొనగా , జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు వివిధ మండలాల నుండి సుమారు 25 జట్లు పోటీలలో పాల్గొన్నాయి.

## క్రైస్తవుల ఆస్తుల అన్యాక్రాంతంపై చర్చకు సిద్ధం

**(మొదటిపేజీ తరువాయి)**

ఆరోపించారు. చంద్రబాబు హయాంలో దళితులపై దాడులు అమానుషాలు జరిగాయని ఆరోపించారు. కొంతమంది దళితులను చంద్రబాబు తన దగ్గర పెట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకింగా మాట్లాడిస్తున్నారన్నారు. దళితులకు మేలు జరిగే కార్యక్రమాలను కోర్టుకు వెళ్లి అడ్డుకున్న చంద్ర కూడా చంద్రబాబుదేనని మంత్రి నిప్పులు చెరిగారు.

## శ్రీశైలంలో మల్లన్నకు వైభవంగా ఊయల సేవ

**(మొదటిపేజీ తరువాయి)**

శ్రీస్వామి,అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ,పుష్పార్చనలు జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది.

**అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాంప్రదాయ నృత్యం,కూచిపూడి,భరతనాట్యం, భజన వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.శుక్రవారం సాయంత్రం ఆలయ దక్షిణ మాడవీధుల్లో నిర్వహించిన సాంప్రదాయ నృత్యం భక్తులను ఆకట్టుకుంది.

## జర్నలిస్టు పై దాడి పిరికిపంద చర్య

**ఆలూరు, మేజర్న్యూస్ :** ప్రస్తుత సమాజంలో జర్నలిస్టు లపై దాడులు చేయడం పిరికిపంద చర్య అని అటువంటి వారిని చట్టం తగిన విధంగా శిక్షించాలని ఏపిడబ్ల్యుజెఎఫ్ తాలుకా అధ్యక్ష,కార్యదర్శిలు మోహన్ రాజు,కృష్ణ లు అన్నారు.శుక్రవారం ఆలూరు లో ఆంధ్రజ్యోతి జర్నలిస్టు శివ కేశవ్ పై దాడి చేసిన వారిని శిక్షించాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా ఆస్పరి మండలంలో ఏర్పాటు చేసిన వైసిపి పార్టి జడ్పీటిసి విరుపాక్షికి చెందిన ఫ్లెక్సీ లను మంత్రి సోదరులు,అనుచరులు తొలగిస్తున్న దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న జర్నలిస్టు శివకేశవ్ పై మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ ఆయన అనుచరులు దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు.ఇప్పటికైనా దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని మరల పునరావృతం కాకుండా ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జగదీష్ రెడ్డి,సాయి పాల్గొన్నారు.



తహశీల్దార్కు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టు నాయకులు




చంటి పిల్లలతో కలిసి నిరసనలు చేస్తున్న అంగన్వాడీలు

## చంటి పిల్లలతో కలిసి
## నిరసన చేపట్టిన అంగన్‌వాడీలు

**తల్లులకు మద్దతుగా చంటి పిల్లలు**

**ఆలూరు, మేజర్న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో అంగన్ వాడీలు చేపట్టిన 11 వరోజు నిరసన కార్యక్రమంలో వారు చంటి పిల్లలతో కలిసి అంబెద్కర్ సర్కిల్ లో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ వైఎస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం, అంగన్ వాడీలకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా 11 రోజులుగా తల్లి,పిల్లలు కలిసి నిరసన చేపడుతున్నా ప్రభుత్వం నిద్ర పోతుందని ఇప్పటికైనా జగన్ అంగన్ వాడీల డిమాండ్ లను నెరవేర్చుటకు చర్చలకు పిలవాలని వారు కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణ స్వామి, షాకిర్, కృష్ణ, మైనాలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు శివకేశవ్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**ఆలూరు, మేజర్న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి లో ఆంధ్రజ్యోతి విలేఖరి శివకేశవ్ పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ సర్కిల్ లో నిరసన చేపట్టారు. శుక్రవారం ఆలూరు లో అంబేద్కర్ సర్కిల్ లో టిడిపి,కాంగ్రేస్, వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాల నాయకులు ఏపియుడబ్ల్యుజె నాయకులకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు లపై దాడులు చేయకుండా కఠిన చట్టాలు తీసుకురావలని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని గతంలో కూడా పోలీసులపై కూడా దాడులు చేశారని ఇప్పటికైనా పోలీసు అధికారులు వారికి వత్తాసు పలకకుండా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం జర్నలిస్టు లు ఎస్సై ఓబులేసుకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నారాయణస్వామి,లక్ష్మీ నారాయణ, భాస్కర్, అశోక్ యాదవ్, నాగరాజు, హెూతూరప్ప, కొమ్ము రామాంజనేయులు, జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్, సుంకన్న స్వరూప్ కుమార్, శ్రీధర్, గోపాల్, యశోద, గోవిందు రాజులు, వీరేశ్, అంజి, కోటి, బద్రి, రాజు, హనుమేష్, భీమ, మల్లి స్వామి, గోపాల్, ఖాదర్, ప్రసాద్, రాం మోహన్ ,లు పాల్గొన్నారు.



ఎస్సై ఓబులేసుకు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టు నాయకులు

# రిటైర్డ్ ఉపాధ్యాయురాలు దారుణహత్య



దారుణహత్యకు గురైన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు గ్లాడియా

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున రిటైర్డ్ ఉపాధ్యాయురాలు గ్లాడియా(64) దారుణహత్యకు గురయ్యారు. ఈమె భర్త ఆకాశవాణిలో పదవీ విరమణ చేసి గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు సంతానం కాగా వారికి వివాహాలు జరిగి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. గ్లాడియా ఒక్కరే ఇంటిలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం పని మనిషి వచ్చి బయట నుండే తాళం వేసి ఉండడం గమనించి తనకు చెప్పకుండా ఎక్కడికి వెళ్లరనే అనుమానంతో ఇంటి పరిసరాలను, కిటికీలను తెరచి చూడగా బెడ్‌రూంలో గ్లాడియా మృతి చెంది ఉన్నారు. దీంతో పనిమనిషి పోలీసులకు సమాచారం ఇవ్వగా నంద్యాల టౌన్ డీఎస్పీ మహేశ్వరరెడ్డి, సీఐలు ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర రావులు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా గ్లాడియా హత్యకు గురైనట్లు నిర్ధారించారు. తలపై కత్తిపోటు ఉండడంతో పాటు మొహం మీద మొత్తం మసాలా పొడి చల్లబడి ఉంది. బెడ్ రూంలోని బీరువాలో నగలు, నగదు, విలువైన ఆస్తి పత్రాలు దొంగలించబడ్డాయి. అయితే ఆమె మెడలోని బంగారు గొలుసు అలాగే ఉండడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. తెలిసిన వారే ఆస్తి కోసం హత్య చేశారా లేక దోపిడీ దొంగల హస్తం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. అయితే శుక్రవారం తెల్లవారుజామున ఆప్రాంతంలో కర్నాటక రిజిస్ట్రేషన్ ఉన్న కారు అనుమానస్పదంగా సీసీ కెమెరాలలో కనిపించడంతో పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టారు. తల్లి హత్యకు గురైందన్న సమాచారంతో ఆమె కుమార్తెలు నంద్యాలకు చేరుకుని రోదించారు. కుమార్తెల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ మహేశ్వరరెడ్డి తెలిపారు. వివాదరహితురాలుగా ఉన్న గ్లాడియా హత్యకు గురికావడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా విషాదచాయలు అలుముకున్నాయి.

# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

రాస్తారోకో నిర్వహించిన అంగన్వాడీలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె 11రోజుకు చేరింది. వారి డిమాండ్లను తీర్చకపోవడం ప్రభుత్వ వైఫల్యమైందని ఆగ్రహిస్తున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటనునిలబెట్టుకోవాలని నినాదాలు చేస్తూ పాములపాడు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు11 రోజులుగా రోజు ఒక వినూత్న పద్దతిలో అంగన్వాడీలు ఆందోళన ప్రదర్శనలు చేస్తున్నారు. చాలీచాలని జీతాలతో బతకడం కష్టం ఉందంటూ అంగన్‌వాడీలు చేస్తున్న విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అంటున్నారు. తాజాగా మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన తరువాత గంజితాగడానికైనా వీలుగా గ్రాట్యుటీని ఇవ్వాలన్న కోరికను సైతం తమ పరిధిలోనిది కాదంటూ తిరస్కరించారని. జీతాలు పెంచకపోయినా సమ్మెను విరమించాలని అంగన్‌వాడీలను కోరడంపై అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్వాడి యూనియన్ నాయకులు శివలక్ష్మి నాగమద్దమ్మ నాగమణి శ్రీలత వెంకటలక్ష్మి రైతు సంఘం నాయకులు స్వామన్న వెంకటేశ్వరరావు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# గణితంలో రాణిస్తే జీవితంలో ఉన్నత స్థానం

– డిప్యూటి డీఈఓ హనుమంత రావు



శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**నందికొట్కూరు/మిడ్తూరు, మేజర్‌న్యూస్ః** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మిడ్తూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్కూల్ మరియు కస్తూరిబా స్కూళ్లలో శుక్రవారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా పూల మాలలు అర్పించారు. అనంతరం శ్రీవాణి స్కూల్‌లో డిప్యూటి డీఈఓ హనుమంత రావు మాట్లాడుతూ గణితంలో రాణిస్తే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదుగవచ్చని అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఫార్ములాలను ప్రపంచానికి అందించిన ఘనత రామానుజన్ అని ఆయన సేవలను విద్యార్థులతో పంచుకున్నారు. రామానుజన్ సేవలకు గాను అత్యంత చిన్న వయస్సులోనే గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్నాడు. ఆయన రచనలు కూడా మ్యాథ్స్ జీనియస్ ద మ్యాన్ హూనౌఇన్ఫినిటి అనే పేరుతో కూడా సినిమా తీశారని అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రపంచంలోని గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరని అన్నారు. విద్యార్థులు గణిత సూత్రాలపై పట్టు సాధిస్తే ప్రశ్నలు సులభంగా చేయగలరని గణితంను సరైన రీతిలో సాధన చేస్తే విద్యార్థులు మంచిస్థాయికి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి విజయకుమార్, గణిత ఉపాధ్యాయుడు యన్.రవీంద్ర, ప్రతాప్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలుః**

మిడ్తూరులోని లక్ష్మి చెన్నకేశ స్కూల్‌లో ప్లకార్డులతో అర్థమయ్యే రీతిలో లెక్కాలతో కూడిన నాటికను ప్రదర్శించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ శివ కిరణ్ యాదవ్ మాట్లాడుతూ గణితంలో ఎవరు రాణిస్తారో వారు జీవితంలో ఉన్నతస్థాయిలో నిలుస్తారని గణితంలో పట్టు సాధించడం వల్లనే పోటీ పరీక్షల్లో నెగ్గి ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు. ఈ స్కూల్‌కు ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనాథ్ పాల్గొని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి చెన్నకేశవ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్రవేత్త జయంతి వేడుకలు



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** నారాయణ ఫ్రైమ్ ఇంగ్లీష మీడియం స్కూలులో గణీత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని డైరెక్టర్ దీప్తి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా కరస్పాండెంట్ నరేషాచారి మాట్లాడుతూ, బ్రిటీష్ పరిపాలన కాలం లో భారతదేశానికి చెందిన గణీత శాస్త్రవేత్త 20వశతాబ్దంలోప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణీత మేధావుల్లో ఒకరు శుద్ద గణీతంలో ఈయన కు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయిన గణీత విశ్లేషణ, సంఖ్య శాస్త్రం, అవిరామ బిన్నాలు లాంటి గణీత విభాగాల్లో విశేషంగా కృషి చేశారన్నారు. గణీత ఉపా ధ్యక్షుడు సతీష్ కుమార్, ఆంజి, జోష్న, బాలు, ఈశ్వర్, నిజాం, అంజినమ్మ, రేష్మా, గంగమ్మ, పాల్గొన్నారు.

## ఈ కామర్స్ పోటీలలో గోనెగండ్ల విద్యార్థి ప్రతిభ



రివార్డు అందుకుంటున్న అభిలాష్ రెడ్డి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జరిగినజిల్లా స్థాయి కాంపిటీషన్ వినియోగదారులు ప్రొటెక్షన్ ఈ కామర్స్ పోటీలలో గోనెగండ్ల విద్యార్థి అబిలాష్‌రెడ్డి తన ప్రతిభను చాటాడని గోనెగండ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షహానా పర్వన్ తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో అభిలాష్రెడ్డి రెండో స్థానం లో గెలుపొం వాడని విద్యార్థికి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు రూ. 1000 రివార్డును జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య అందజేశారు. దీంతో విద్యార్థి అభిలాష్రెడ్డిని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.




## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీవీ

**నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందజేత**



నగదును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బివి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోసిగి రోడ్, ఎల్లమ్మ బీడులో నివాసం ఉంటున్న నిరుపేద సుశీలమ్మ, రాధమ్మ లకు చెందిన నివాస గుడిసెలు అనుకోకుండా విద్యుత్ సర్క్యూట్ కు గురై పూర్తిగా దగ్ధం అవడం జరిగింది. విషయం తెలుసుకుని వెంటనే బాధితులను మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను ఆయన పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని బాధితులను ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకోవాలని స్థానిక తహసీల్దార్ తో మాట్లాడి తన వంతుగా ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం, బ్యాళ్లు, దుప్పట్లు, చీరలు నిత్యావసర సరుకులతో పాటు నగదును అందజేశారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి దేవేంద్ర, నాయకులు గురురాజా దేశాయ్ పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడి పై ఫిర్యాదు

**కోసిగి,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడిపై అదే గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు ఫిర్యాదుచేయడం జరిగింది. గ్రామంలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈవిషయంపై గ్రామంలో వాదోపవాదాలు జరిగి చివరకు పోలీసులను ఆ కుటుంబ సభ్యులు ఆశ్రయించి ఆ ఉపాధ్యాయుడిపై ఫిర్యాదుచేశారు.

## 11వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల దీక్ష



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడి వర్కర్లు, ప్రజా సంఘాల నాయకులు

**వెల్దుర్తి,మేజర్‌న్యూస్ః** న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దీక్ష శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్లు యూనియన్ ఆద్వర్యంలో పాతబస్టాండ్ సర్కిల్‌లో నేలపై కూర్చొని నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల నుండి పసిబిడ్డలకు, గర్భవతులకు, బాలింతలను దగ్గరుండి వారి ఆరోగ్యంపై ప్రభుత్వం చెప్పిన ప్రకారం అనేక సేవలు అందిచామని, అలాంటి మాకు మేము కోరుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అద్యక్షులు బి.మాధవస్వామి, ఏపి అంగనవాడి వర్కర్లు, హెల్పర్స్ వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల నుంచి సుజాత, సావిత్రి, వెంకటేశ్వరమ్మ, రేణుక, రాధమ్మ, వరలక్ష్మి, సెమినాబేగం తదితరులు పాల్గొన్నారు.

## వెంగళాంపల్లె మర్లపాయి కొండల్లో చిరుత సంచారం

**భయాందోళనలో గ్రామస్తులు**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో వెంకటాంపల్లి, వెంగళాంపల్లి గ్రామాల మద్యన గల మర్లపాయి కొండల్లో చిరుత సంచరించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు బొగ్గుల జాలప్ప మాట్లాడుతూ తన పొలం దగ్గర కుక్కను చిరుత తీసుకెళ్ళిన దృశ్యాన్ని చూశానన్నారు. చిరుత సంచారాన్ని గ్రామంలో తెలియజేయడంతో గ్రామంలోని ప్రజలు, పొలాలకు వెళ్లే కూలీలు భయాందోళనకు గురౌతున్నారు.

## విలేకరిని పరామర్శించిన ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే నాయకులు



విలేకరిని పరామర్శిస్తున్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు.

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరుల దాడిలో గాయపడి ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆస్పరి మండల ఆంధ్రజ్యోతి విలేకరి శివ కేశవ్‌ను శుక్రవారం ఐజేయూ నాయకులు కొండప్ప, నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిలు పరామర్శించారు. జర్నలిస్ట్ శివ కేశవపై మంత్రి అనుచరులు చేసిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. దాడి జరిగిన తీరుని అడిగి తెలుసుకుని శివకేశవ్ కు ధైర్యం చెప్పారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్, కార్యవర్గ సభ్యులు మహేష్, తాలూకా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున, హుస్సేన్ ఏపీయూడబ్ల్యూజే నాయకులు రవి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 23 | డిసెంబర్ 2023

## అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొన్న భూమా కిషోర్ రెడ్డి


పూజలు నిర్వహిస్తున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి శుక్రవారం అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. రామాలయంలో ఉన్న అయ్యప్ప భక్తులు భవానీ భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూమా కిషోర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి భవాని మాతకు పూజలు నిర్వహించారు. అన్నదాన కైకర్యానికి తన వంతు సహా యంగా 15000 రూపాయలను అందజేశారు.పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంత రం అయ్యప్ప మరియు భవాని భక్తులకు భూమా కిషోర్ రెడ్డి బిక్ష నిర్వహించారు. అయ్యప్ప భక్తులు శబర మలైకి ఇరుముడి వేసుకుని వెళుతుండడంతో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా సహాయ కార్యదర్శిగా మద్దిలేటి



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంబాలపాడు గ్రామానికి చెందిన హెచ్.మద్దిలేటిని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమితులైయ్యారు.ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ,వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా సహయ కార్యద ర్శిగా ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.తాను కర్తవ్యాన్ని నెరవేరుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా సహాయ కార్యదర్శిగా పదవి అప్పగించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన అన్నారు.ఇందుకు సహకరించిన క్రిష్ణగిరి మండల వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెల్పుకున్నారు.

## డాక్టర్ రవికృష్ణకు జాతీయ ఐఎంఏ ఉత్తమ రాష్ట్ర అధ్యక్ష పురస్కారం


డాక్టర్ రవికృష్ణ

**నంద్యాల టౌన్, మేజర్ న్యూస్ :** డాక్టర్ రవికృష్ణకు జాతీయ ఐఎంఏ ఉత్తమ రాష్ట్ర అధ్యక్ష పుర స్కారంనకుఎంపికయ్యారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఈ సంవత్సరంలో డాక్టర్ జి.రవికృష్ణ రాష్ట్రంలో నూతనంగా వెయ్యి మంది వైద్యులను ఐఎంఏ సభ్యులుగా చేర్చుకోవడం తద్వా రా మొత్తం రాష్ట్ర ఐఎంఎ సభ్యుల సంఖ్య ఇరవైవేలు దాటేలా చేసినందుకు, కొత్తగా ఆరు నూతనశాఖలు ప్రారంభించడంలో, పలు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహించినం దుకు,ఐఎంఏ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, వివిధ వైద్య సేవా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహించిన దానికి గుర్తింపుగా జాతీయ ఐఎంఏ "ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ పురస్కారం" ఢిల్లీలో ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్ ప్రకటించారు.ఈనెల 27వ తేదీ తిరువనంతపురంలో నిర్వహించనున్న 98 వ జాతీయ ఐఎంఏ సదస్సులో ఈ పురస్కారాన్ని ఇవ్వనున్నారు.డాక్టర్ రవి కృష్ణ కు పురస్కారం ప్రకటించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎంఏ నాయకులు, సభ్యులు హర్షం ప్రకటించారు.

## కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో క్రిస్మస్ క్రీడా సంబరాలు


పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో క్రిస్మస్ క్రీడా సంబరాలు ఘనంగా జరిగాయి. జోహరాపురం ఇండోర్ స్టేడియంలో బాల్‌బ్యాడ్మింటన్ ఫైనల్ మ్యాచ్ పోటీ జరిగింది. ఈ నెల 3వతేదీ నుంచి క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్ పోటీలు జరుగుతున్నాయి. క్రిస్మస్ సందర్భంగా ఇలాంటి క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమని సీఓఓ సునిల్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ ఆనంద్, ఈశ్వర్, రాజు పాల్గొన్నారు.

## బీసీల బాంధవుడు చంద్రన్న


బుక్‌లెట్ విడుదల చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బీసీల బాంధవుడు చంద్రన్న అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. 74మంది బీసీ నేతలను క్రూరంగా చంపినా జగన్ మోహన్ రెడ్డి ముఠా 5వేల మంది బీసీలపై దాడులు అక్రమ కేసులు , జైలు నిర్భంధాలు బీసీలను వెన్నువిరుస్తూ జగన్ రెడ్డి అనే బుక్‌లెట్‌ను మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ అధ్యక్షులు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి నడిపి భూషన్న, స్టేట్ కోఆర్డినేటర్ తిరుపాల్ బాబు, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు బాలనాయుడు, శ్రీనివాసులు, నరసింహులు, గుర్రప్ప, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు రాణించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు రాణించాలని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య కోరారు. బీహార్‌లో జరుగనున్న జాతీయ స్థాయి అండర్-17 బాలికల పోటీలకు వెళ్లే రాష్ట్ర జట్టుకు ఆయన శుక్రవారం వీడ్కోలు పలికారు. రాష్ట్ర జట్టు క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి పతకాలతోపాటు ప్రేక్షకుల అభిమానాన్ని కూడా గెలుచుకోవాలన్నారు.

## టిడిపి సభ గ్రాండ్ సక్సెస్‌తో వైసిపికి భయం పట్టుకుంది

- రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి, జనసేన పార్టీల పొత్తు చారిత్రాత్మక అవసరం
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు


మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా పోలిపల్లిలో మొన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు 5 లక్షల మందికి పైగా జనం ఒక ప్రభంజనంలా వచ్చి గ్రాండ్ సక్సెస్ కావడంతో వైసిపి పార్టీకి తీవ్ర భయం పట్టుకుందని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ పత్రికాప్రకటనను విడుదల చేశారు. ఈ సభలో ఒకే వేదికపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ని, నందమూరి బాలకృష్ణని, నారా లోకేశ్‌లను చూసివైకాపాపార్టీకి ఓటమిభయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పినట్లు..టిడిపి పార్టీ, జనసేన పార్టీల పొత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక చారిత్రాత్మక అవసరమని అందులో పేర్కొన్నారు. అయితే ఈ పొత్తు కేవలం 5 కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తు కోసమేనని మీనాక్షినాయుడు అభిప్రాయపడ్డారు.జగన్మోహన్‌రెడ్డి అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో కూలిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి అహంకారానికి, ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధమని ప్రకటించారు. విద్య, వైద్యం, రోడ్లు, రహదారులతో పాటు రాష్ట్రంలో అన్ని రంగాలను సీఎం జగన్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అసలు రాజధానే లేకుండా చేశారని వ్యాఖ్యానించారు. వైసిపి పార్టీ అధికారంలోఇంకా కొనసాగితే. . ప్రజలు తమ ఇళ్లల్లో కూడా సురక్షితంగా ఉండలేని దౌర్భాగ్యపు పరిస్థితులు దాపురిస్తాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో నేరాల రేటు పెరగడంతో పాటు ఆంధ్రప్రదేశ్ సహజ వనరుల దోపిడీ నిరంతరంకొనసాగుతూనే ఉంటుందని ఆరోపించారు.అమరావతిలోనైనా, లేక తిరుపతిలో జరిగే సమావేశాల్లోనైనా టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రకటిస్తారని వెల్లడించారు. రానున్న 2024 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోమార్పు అనివార్యమని స్పష్టం చేశారు. ఆ మార్పు కోసమే టిడిపి, జనసేన పార్టీలు కలిసికట్టుగా పని చేస్తాయని తెలిపారు.ఇకరాష్ట్రమంతటా 'హలో ఏపీ..బైబై వైసిపి' అంటూగట్టిగా నినదించాలని ప్రజలకు మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఉన్నటువంటి జీనియస్ గ్లోబల్ స్కూల్ నందు జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏవో శ్రీనివాసులు మాట్లాడుతూ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ గా జరుపుకుంటారు. ఆయన చిన్న తనంలోనే గణిత శాస్త్రంలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారు. తన వయసు మించి ప్రతిభ చూపేవాడు తన ప్రావీణ్యంతోనే కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు పూర్తి చేసి భారతీయుల గొప్పతనాన్ని ప్రపంచం నలుమూలల వ్యాపింప చేశాడు. చిన్నతనంలోనే అనేక ప్రశంశలు పొంది అనారోగ్యంతో మరణించాడు. ఆయన మరి కొంత కాలం బతికివుంటే గణితంలో మరెన్నో ఆవిస్కరణలు చేసేవాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు రామానుజన్ బయోగ్రఫీ నాటకం, మరియు గణిత సబ్జెక్ట్ లోని వివిధ ఆకారాలతో, డాన్సులు చేసి అలరించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధి కరెస్పండంట్ గంగాధర్‌రెడ్డి, డీన్ సతీష్ చంద్ర, ప్రిన్సిపాల్ ముల్లా జైబ భక్తియ, ఏవో శ్రీనివాసులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి/దండ్రులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

- 140 ఎంపీల సస్పెన్షన్‌కు కాంగ్రెస్ పార్టీ నిరసన



అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి సభ్యులను పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వివక్ష పార్టీల గొంతు నొక్కి అన్యాయంగా సస్పెండ్ చేయడం భారతదేశ సౌర్వభౌమాధికారాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణను ఖూనీచేసినట్లేనని నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు చింతలయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు తదితరులు మాట్లాడుతూ దేశాభివృద్ధికి ద్రోహం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి సభ్యులు దేశ వ్యాప్తంగా తమ నిరసన తెలియచేశారు. ఇందులో భాగంగా ఏఐసీసీ ఆదేశానుసారం, పీసీసీ డీసీసీ పిలుపు మేరకు ఇండియా కూటమి సభ్యులు దేశ వ్యాప్తంగా తమ నిరసన తెలియజేస్తున్నారన్నారు. అలాగే అఖిలపక్ష నేతలతో సీఐటీయూ, సీపీఎం కార్మిక కర్షక పార్టీల నాయకుల కార్యకర్తలతో శ్రీనివాససెంటర్‌లో వైయస్సార్ విగ్రహం వద్ద అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. కనీస పనికి కనీస వేతనం అనే నినాదంతో అంగన్‌వాడీ వర్కర్స్ చేస్తున్న పోరాటానికి వైసీపీ ప్రభుత్వం స్పందించకపోవడం విచాకరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను అప్పచెప్పడం తక్షణమే, కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ ఫరూక్, పట్టణ కోశాధికారి ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కరాటే బాలకృష్ణ, జిల్లా సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, సహాయ కార్యదర్శి కరీముల్లా, చాబోలు సలాం, మహమ్మద్ రఫి, రాష్ట్ర సేవాదళ్ మస్తాన్‌ఖాన్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కై రాస్తారోకో..



**చాగలమర్రి,మేజర్ న్యూస్:**అంగన్వాడీలసమస్యలనుప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు, ఏఐటీయూసీ సిసంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగాసిఐటియు నాయకులు పద్మావతి వసంత కళ్యాణి సంజమ్మ వై పద్మావతి నాగమణి ఆధ్వర్యంలోఅంగన్వాడీలు సహాయకులుఅంబేద్కర్ సర్కిల్ నుంచి జాతీయ రహదారి పిఎస్ డాబా మలుపు వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ తిరిగి అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుని నిరసన తెలుపుతూ రోడ్డుపై బైటాయించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలోఏరాష్ట్రంలో లేనిసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేరు ప్రఖ్యాతలు పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలే అమ్మ ఒడిగా భావించే లక్షలాదిమందికి పైగా మాత శిశువులకు పౌష్టికాహారం అందిస్తూ, పోషణ బాధ్యతలతో పాటు ప్రసవ సమయం వరకు, చిన్నారులకు 5 సంవత్సరాలు వచ్చేంతవరకు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటున్న మాకు కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలను ఇస్తూ కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా గగ్గోలు పెడుతున్న స్పందించకపోవ డం విడ్డూరంగా ఉందన్నారు. పది రోజులుగా మహిళలు రోడ్డెక్కి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతుంటే,ఉద్యమాలను అణచివేసేందుకు నియంతృత్వ ధోరణితో అధికారాన్ని ఉపయోగించుకుని సచివాలయ సిబ్బందితో అంగన్వాడి కేంద్రాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మొబైల్ ఫోన్లు ఇచ్చినప్పటికీ పనిచేయకపోగా సొంత ఫోన్లో ద్వారా విధులు నిర్వహిస్తున్నామన్నారు. అధికారులతో, పోలీసుల ఒత్తిడితో సమ్మె విరమింప చేయడానికి ప్రయత్నిస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రాస్తారోకోలో సిఐటియునాయకురాలు రెహనా, మాబుచాన్, హసా నమ్మ,గుర్రమ్మ,జ్యోతి,మేరీ, రహమత్, వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు. పోలీసులను చూసి రాస్తారోకోను విరమించుకోవడం కోసమెరుపు..

## కీ.శే. బీసీ బాలతిమ్మారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆలిన్‌వన్ గైడ్ల పంపిణీ



గైడ్లు పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** కీ.శే. బీసీ బాల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం వారి వర్ధంతి రోజున బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రజారెడ్డి వివిధ హాస్టళ్లలోనే విద్యార్థులకు ఆలిన్‌వన్ గైడ్లను పంపిణీ చేశారు. శుక్రవారంనాడు బనగానపల్లె కస్తూరిబా గాంధీ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినీలకు ఆలిన్‌వన్ గైడ్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక ఆశయం ఏర్పరచుకొని దానికనుగుణంగా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. గతంలో కీనస వసతులు లేనప్పుడు సైతం ఎంతో మంది నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యశించి ఉన్నతస్థాయికి చేరుకున్నారని విద్యార్థి దశలో తప్పటడుగులు వేయకుండా క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యశించాలన్నారు. పిల్లలపై టీవీలు, సెల్‌ఫోన్‌ల ప్రభావం చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. తన సోదరుడైన కీ.శే. బాలతిమ్మారెడ్డి పుస్తకాలు చదివేందుకు ఎక్కువ ఆసక్తి చూపేవారని ఆయన జీవితంలో కొన్నివేల పుస్తకాలు సేకరించి భద్రపరిచారని తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పేద విద్యార్థులకు ఉపయోగపడేలా మంచి కార్యక్రమం చేయాలనే నిర్ణయించారని అందులో భాగంగానే ఆలిన్‌వైన్ గైడ్‌లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పాఠశాలలో430 మంది విద్యార్థినీ విద్యార్థులకు 1.60వేల రూపాయలు విలువ చేసే గైడ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.

## టీజీ భరత్ సమక్షంలో టీడీపీలో చేరిన యువత

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** నగరంలోని 22వార్డుకు చెందిన యువత టీజీ భరత్ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజుయాదవ్ ఆధ్వర్యంలో వీరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం యువత కష్టపడాలన్నారు. టీడీపీ వస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందనానరు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే యువత భవిష్యత్తుకు ఒక మార్గం చూపిస్తానన్నారు. టీజీ భరత్‌ను గెలిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని యువత అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకవస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో నితిన్, సాయినాథ్, అమర్, అఖిల్ పాల్గొన్నారు.



టీడీపీలో చేరుతున్న యువత

# బీసీల వెన్ను విరుస్తున్న జగన్‌రెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీసి.జనార్ధన్‌రెడ్డి, టిడిపి బీసి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** బనగానపల్లె టిడిపి ఇంచార్జ్ బీసి జనార్ధన్ రెడ్డి బనగానపల్లె పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం టిడిపి ఇంచార్జ్ బీసి.జనార్ధన్‌రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున ఆధ్వర్యంలో బీసిల వెన్ను విరుస్తున్న జగన్‌రెడ్డి పుస్తకాని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రజలకు మాయమాటలు చెప్పి రూ. 75,769 కోట్ల బీసి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. ఆదరణ లాంటి 30కి పైగా బీసి సంక్షేమ పథకాలను రద్దు చేశారని, రిజర్వేషన్లు 34శాతం నుండి 24శాతంకి తగ్గించి, 16,800 రాజ్యాంగ బద్ద పదవులను దూరం చేశారని, 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేస్తున్నారన్నారు. అందులో అత్యధిక భాగం బీసిలవేనని గుర్తుచేశారు. రాక్షస పాలన నుండి విముక్తి పొందే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. అనంతరం ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున మాట్లాడుతూ 70వేలకు పైగా బీసి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని, 13 బీసి భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణాలను నిలిపివేశారని, సీనియారిటీలో 5వ స్థానంలో ఉన్న ద్వారకా తిరుమలరావును తప్పించి 16వ స్థానంలో ఉన్న రాజేంద్రనాథ్‌రెడ్డిని డిజిపిగా సిఎం జగన్‌రెడ్డి నియమించారన్నారు. 75 మంది బీసి నేతలను క్రూరంగా నరికి చంపిన జగన్‌రెడ్డి ముఠా 5వేల మంది బీసిలపై దాడులు, అక్రమ కేసులు, జైలు నిర్భందాలు చేశారని మండిపడ్డారు. కావున రాబోయే ఎన్నికలలో జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ వడ్డె తిరుపాల్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నడిపి ఉప్పరి భూషన్న, బనగానపల్లె నియోజకవర్గ బీసిసెల్ అధ్యక్షులు పాలుకురు శంకర్, డోన్ బీసిసెల్ ఉపాధ్యక్షులు పెనుకొండ ధను, బనగానపల్లె బీసిసెల్ ఉపాధ్యక్షులు బాలనాయుడు, టిడిపి బెస్త సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షులు పిజి.వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గురప్ప, మంగమ్మపేట శ్రీనివాసులు, నరసింహులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిస్టర్ స్టాన్సిలాస్‌లో
## ఘనంగా గణిత దినోత్సవం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్‌:** నగరంలోని సిస్టర్ స్టాన్సిలాస్‌లో ఘనంగా గణిత దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థల సీఈవో శ్రీఅనూప్ చిత్తరంజన్ మాట్లాడుతూ రామానుజన్ స్ఫూర్తితో నేటితరం విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ ఐశ్వర్యయ్య, సిస్టర్స్ స్టాన్సిలాస్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీమణిమాలిక, కో-ఆర్డినేటర్ మెర్సీరాజకుమారి, గణిత అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




ఆకట్టుకున్న గణిత ఎగ్జిబిషన్

## ఒయాసిస్, ప్రైమ్ ప్లస్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :**
నగరంలో కార్పొరేట్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ల పేరుతో ప్రజల నుంచి రూ.లక్షలు వసూళ్లు చేస్తున్న ఒయాసిస్, ప్రైమ్‌ప్లస్ టేస్టీ బేబీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ మరకు శుక్రవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఏవో అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, బాబయ్య, బీసన్న, సురేంద్రలు మాట్లాడుతూ ఈ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదన్నారు. స్కానింగ్ పేరుతో రూ.వేలు దోచుకుంటున్నాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అయోధ్య రామాలయ అక్షింతలను తీసుకోండి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:**

కొలిమిగుండ్ల మండలం నందు ఉన్న అయోధ్య రామాలయ అక్షింతలను కొలిమిగుండ్ల మండలంలోని అన్ని గ్రామాలకు ముక్కోటి ఏకాదశి శనివారం ఉదయం నుండి ప్రతి గ్రామంలోని అన్ని దేవాలయాలకు కొలిమిగుండ్ల నందు ఉన్న సీతారాముల దేవాలయం నుండి జనవరి 01 నుండి 5వ తేదీ వరకు వితరణ చేయడం జరుగుతుందని అన్ని గ్రామాల విశ్వహిందూ పరిషత్ సభ్యులు తీసుకోవాలని ప్రఖండ అద్యక్షులు చలమయ్య , బనగానపల్లె విశ్వహిందూ పరిషత్ కార్యనిర్వహణ సభ్యులు కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని, రాముడు, చంద్రశేఖర్, నందిపాడు మునిగోపాల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మొదటి ప్రయత్నంలోనే ఎస్సై ఉద్యోగం సాధించిన రైతు బిడ్డ



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం, తోడెండ్ల పల్లె గ్రామానికి చెందిన ఓబులేసు, వెంకట లక్షమమ్మ దంపతుల రెండవ కుమారుడైన మైదుకూరు వీర ప్రతాప్ ఇటీవల విడుదలైన ఎస్సై ఫలితాలలో మొదటి ప్రయ్నంలోనే ఏ.పి.ఎస్.పి విభాగంలో ఎస్సై ఉద్యోగం సాధించాడు. వీరప్రతాప్ 2020లో బీటెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యో గమే లక్ష్యంగా సాఫ్ట్వేర్ జాబ్ ను వదిలేసి గ్రామంలో తండ్రికి వ్యవసాయంలో సహాయం చేస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ మొదటి ప్రయత్నం లోనే ఎస్సై జాబ్ సాధించాడు. ఎస్సై జాబ్ సాధించిన వీర ప్రతాప్ ను గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం-మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో వారు పర్యటించారు. గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకుడు కార్యకర్తలు వారికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న టీడీపీ కార్యకర్తలు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బీసీ ఇందిరమ్మ, చల్లా శ్రీలక్ష్మీ



వధూవరులను ఆశీర్వదిస్తున్న బీసీ ఇందిరమ్మ,

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయి సదన్ కళ్యాణ మండపం నందు శుక్రవారంనాడు టీడీపీ నాయకుడు అందెరాము, శివలక్ష్మి దేవీల కుమారుడు అశోక్ వివాహ ఆహ్వాన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ ఇందిరమ్మ, చల్లా శ్రీలక్ష్మి, కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, మూలే రామేశ్వర రెడ్డి, ఎర్ర బోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, బెలుం పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామనుజన్ ప్రతి విద్యార్థికి ఆదర్శ ప్రాయుడని ఎంపీపీ నసూరుద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి వేడుకలు ఘనంగా ఉపాధ్యాయులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులచే గణిత శాస్త్రం కు సంబందించిన పరికరాలను తయారు చేయించి ఎగ్జిబిషన్ను ఉపాధ్యాయులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంపీపీ నసూరుద్దీన్ బహుమతులు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఆయన గణితంలో చూపిన మేధాసంపత్తికి గుర్తుగా ఆయన జన్మిదినాన్ని గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మన దేశ గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహాను భావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు బందేనావాజ్, గోవిందు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ

## మెళకువలతో గణితం సులువు



శ్రీనివాసరామానుజానికి నివాళులు అర్పిస్తున్న స్కూల్ ఉపాధ్యాయులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** విద్యార్థులు మెలకువలతో కూడిన గణితాన్ని అభ్యసిస్తే గణితం ఎంతో సులభతరం అవుతుందని వెంకటేశ్వరస్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుళ్లాయిరెడ్డిలు అన్నారు. గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని వెంకటేశ్వరస్కూల్ నందు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు గణితానికి సంబందించిన వివిధ ఆకృతులను వారు పరిశీలించి, వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితంతో మన జీవితం ఎంతో ముడిపడి ఉందని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే గణితశాస్త్రంపై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



### 12వరోజుకు చేరిన
## న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు


దీక్షలో కూర్చున్న న్యాయవాదులు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కర్నూలు నగరంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు శుక్రవారం 12వరోజుకు చేరుకున్నాయి. న్యాయవాదులు ఆర్.క్రిష్ణ, ఆంజనేయులు, దేవేంద్రరెడ్డి, నాగరాజు, నాగశేఖర్, ఖాదీర్ దీక్షలో కూర్చున్నారు. ప్రభుత్వం వెంటనే జీవో 512ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలకు రజక వృత్తి సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు శివారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామశేషన్న, ఓంకార్, ప్రభాకర్‌రెడ్డి, స్వర్ణకుమారి, రాకేష్, షపత్, రవి, తిరుపతయ్య పాల్గొన్నారు.

## రవీంద్ర విద్యాసంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలు


విద్యార్థులకు బహుమతులుఅందజేసిన దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలంలోని అబ్బాస్‌నగర్ రవీంద్ర విద్యా సంస్థల్లో శుక్రవారం రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత నమూనా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్ మమతామోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలను పరిశీలించారు. ఉత్తమ నమూనాలను ఎంపకి చేసి బహుమతులు అందవవారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్‌మోహన్‌కుమార్, వైస్ చైర్మన్ వంశీధర్, పాఠశాలల సమన్వయకర్తలు, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలభారతి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు


ఆకట్టుకున్న వేషధారణలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఓర్వకల్లులో మండల పొదుపు మహిళా సమైఖ్య ఆధ్వర్యంలోని బాలభారతి పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వేసిన వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రిస్మస్‌కు ముందుగానే పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ క్లైమెంట్ సత్యబాబు, వైస్ ప్రిన్సిపాల్ సావ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రీ కామేశ్వరి అమ్మవారికి
## బంగారు తిలకనామం బహూకరణ


నామము


ఆలయ ఏఈఓకు తిలక నామాన్ని అందజేస్తున్న దాత,

**మహానంది, మేజర్‌న్యూస్‌:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి భక్తులు తిలకనామాన్ని బహుకరించాడు. శుక్రవారం నంద్యాలకు చెందిన రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ పరిరక్షణా సమితి అధ్యక్షుడు పూలకుంట అరుణాచారి బంగారు తిలక నామంను ఆలయ ఏఈఓ ఎర్రమల మధుకు అందజేశారు. సంప్రోక్షణ అనంతరం అమ్మవారికి అలంకరించనున్నారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. వీరివెంట పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, క్యాషియర్ శ్రీనివాసులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### కురువ మహా సింహ గర్జనకు
## భారీగా తరలిరావాలి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** మాదాసి మాదారి కురవ కమిటి సభ్యుల,శశికళ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదిన ఆలూరులో జరిగే కురువ మహా సింహ గర్జన కార్యాక్రమానికి భారీగా జనం తరలిరావాలని సంఘం మండల నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం సంఘం గౌరవ అధ్యక్షుడు కాళకప్రసాద్,సలహాదారుడు శేషప్ప,ఎల్లార్తి దర్గప్ప,ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్,కురువ సంఘం ప్రధాన కార్యాదర్శి మల్లయ్య,మండల అధ్యక్షుడు పంపన్నలు మాట్లాడుతూ సింహ గర్జన కార్యాక్రమానికి తెలంగాణ,కర్ణాటక నుండి రాజ్యసభ సభ్యులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,మంత్రులు భారీ ఎత్తున హజరవుతారని చెప్పారు.కుల సర్టిఫికేట్ సాధన కోసం పోరాటం చేస్తున్నట్లు చెప్పారు.పార్టీలకు అతీతంగా కురువ కులస్తులు అధిక సంఖ్యలో హజర్ అయి బహిరంగ సభను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యాక్రమంలో గర్జప్ప,శేషప్ప,సర్దర్,సిద్దప్ప,పెద్ద బీరప్ప,అడివప్ప పాల్గోన్నారు.

## వైసీపీ పార్టీ ఓటమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఇంటింటి కార్యక్రమం


కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్‌:** వైసీపీ పార్టీ ఓటమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారంలో కరపత్రాలను పంచుతూ ప్రతి ఓటరును చైతన్య పరుస్తున్నా తెలుగు దేశం పార్టీ నాయకులు ఎన్ఎండి.ఫిరోజ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొత్తపల్లిలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5కోట్ల ఆంధ్రులకు గ్యారంటీ ఇచ్చేందుకు భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో మినీ మానిఫెస్టో కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజల జీవన ప్రమాణస్థాయి నిర్వీర్యమైందన్నారు. గ్రామాలలో అభివృద్ధి అటకెక్కిందని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడంతో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయన్నారు. గ్రామాలకు తిరిగి పూర్వ వైభవం రావాలంటే రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ జెండా రెపరెపలాడాలని టీడీపీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, తాతిరెడ్డి సురేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, తాతిరెడ్డి నాగేశ్వర రెడ్డి, నక్కా చెన్నయ్య, తాతిరెడ్డి శేఖర్ రెడ్డి, చాకలి నరసింహుడు, బొమ్మిరెడ్డి కిషోర్ రెడ్డి, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అటవీ ప్రాంతంలో
## ప్లాస్టిక్ వాడకం నిషేధం


మాట్లాడుతున్న నాసిర్‌ఝా

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్‌:** బండి ఆత్మకూరు మండలంలోని నల్లమల అటవీ ఫారెస్టులో ప్లాస్టిక్ కవర్లను, వస్తువులను, ప్లాస్టిక్ బాటిళ్లు పూర్తిగా నిషేదించినట్లు బండి ఆత్మకూరు రేంజ్ అధికారి నాసిర్‌ఝా తెలిపారు. శుక్రవారం బండి ఆత్మకూరు ఫారెస్టు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనలు, నాగార్జున సాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వు ఈకో సెన్సిటివ్ జోన్ నోటిఫికేషన్ ప్రకారంగా నల్లమల అటవీ ప్రాంతాన్ని ఫారెస్టు ఫ్రీ జోన్‌గా నిర్ణయించడమైందని తెలిపారు. దీనిద్వారా మండల రేంజ్ పరిధిలోని ఓంకార క్షేత్రం నందలి దుకాణాలు, ఆలయ సముదాయం నందు ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని అందుకు బదులుగా పేపర్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్‌లను వాడాలని సూచించారు. అలా కాకుండా నల్లమల అటవీ ప్రాంతంలో, ఓంకారంలో ప్లాస్టిక్ వినియోగిస్తే చట్ట ప్రకారం రూ.2వేల అపరాధ రుసుం వసూలు చేస్తారని తెలిపారు. మండల ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి అటవీ మరియు వన్యప్రాణుల అభివృద్దిలో పాల్పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో
## నంద్యాలకు పతకాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 16,17 తేదీలలో రెండో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్యాడెట్, తైక్వాండో పోటీలలో నంద్యాలకు చెందిన 8మంది విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించారని కర్నూలు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సుందర్‌రాజు, జిల్లా కార్యదర్శి మహబూబ్‌బాషాలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కర్నూలులో జరిగిన పోటీలలో 11మంది విద్యార్థులు పాల్గొనగా 8మంది విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు ఒక స్వర్ణం, 3 రజత, 4 కాంస్య పతకాలను సాధించి జిల్లాకు పేరును తెచ్చారని తెలిపారు. ఇందులో జంషీద్ హుశేన్ అండర్-53 కె.జి క్యాడెట్ విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. సబ్ జూనియర్ విభాగంలో జంషీద్ హుశేన్ స్వర్ణం, హర్షిత, అంజలి రజత, అద్వైత, కమల్‌నాథ్‌రెడ్డి, బ్లేస్సీ కాంస్య పతకాలు సాధించినట్లు తె లిపారు. క్యాడెట్ విభాగంలో అస్మా, కమల్‌నాథ్‌రెడ్డి , బ్రహ్మతేజ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వీరిని అభినందించారు.


రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు

## ఇండియా కూటమి ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలి


ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

### - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బాబురావు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఇండియా కూటమి ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బాబురావు డిమాండ్ చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని నరేంద్రమోడీ, అమిత్‌షాలు ఖూనీ చేస్తున్నారన్నారు. 146మంది ఇండియా కూటమి ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. బీజేపీ ప్రభుత్వం వల్ల పార్లమెంటు సంఘటన జరిగిందని, దోషులను వెంటనే శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, కొత్తపేట మున్న, సుధాకర్‌బాబు, జాన్‌విల్సన్, లాజరస్, పోతుల శేఖర్, వెంకటసుజాత, సత్యరాజు, రియాజుద్దీన్, ఖాద్రిపాష, బజారన్న, షేక్‌మాలిక్, నవీన్, నాగశేషు, సుబ్రమణ్య, లలిత, హైమావతి, కరుణమ్మ, మద్దమ్మ, ఎ ల్లమ్మ పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దేశ చరిత్రలో సిగ్గుచేటు

### - కాంగ్రెస్ ఇంఛార్జీ నీలకంఠప్ప


గాంధీ పార్కు వద్ద నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఆదోనిరూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇండియా కూటమి 146 పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దేశ చరిత్రలో సిగ్గుచేటని కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, కర్నూలు డిసిసి అధ్యక్షులు బాబురావు ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ పార్కు వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను చూస్తుంటే నియంత పరిపాలన కొనసాగిస్తున్నాడానికి ఇదే నిదర్శనమన్నారు. పార్లమెంట్‌లో విపక్షాలు లేకుండా చేయాలని రాక్షస ఆలోచనలతో బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనించి రాబోవు ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దీలిప్ డోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు, కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన అధ్యక్షుడు సాయినాథ్, ఐఎన్‌టీయుసీ జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నూర్ అహ్మద్, పట్టణ ఎస్టీసెల్ అధ్యక్షుడు సుంకన్న, మాణిక్య రాజు, మద్దిలేటి, నిస్సార్ అహ్మద్, రామన్న యాదవ్, మోహన్ రెడ్డి, అసదుల్లా, రాము, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చదరంగం పోటీలలో

# గురురాజ విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని గురురాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 17న కర్నూలు చెస్ అసోసియేషన్ వారు కేశవరెడ్డి పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి చదరంగం పోటీలలో గురురాజ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపినట్లు తెలిపారు. విష్ణురెడ్డిరెడ్డి అండర్-15 విభాగంలో ద్వితీయ స్థానం, శ్రీనాథ్ ఫిఫ్థ్‌ప్లస్ కైవసం చేసుకోగా, అజిత్ నంద్యాల జిల్లా బెస్ట్ చెస్ క్రీడాకారుడిగా, మెమోంటోను, వినీత్‌కుమార్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, మహీధర్‌రెడ్డి, చరణ్, బద్రిలు జిల్లాస్థాయి చదరంగం పోటీలలో విజేతలుగా నిలిచారు. అనంతరం గురురాజ పాఠశాల ఆవరణంలో జిల్లాస్థాయి చదరంగం పోటీలలో చక్కటి ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందించారు. చదరంగం క్రీడల వల్ల జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు ఏకాగ్రత, క్రీడాకారులకు పోటీ తత్వాన్ని అలవర్చుకునే గుణం, స్నేహభావంతో కలిగి ఉంటారని ఏకాగ్రతతో విద్యార్థులు ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో వీరయ్య, పాఠశాల బృందం పాల్గొన్నారు.


చదరంగం పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న షేక్షావలిరెడ్డి

**జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం:** గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గణిత దినోత్సవానికి గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత ఫెస్ట్ ఎగ్జిబిషన్ ఆవిష్కరించారు. ఒలంపియాడ్, ఐఐటీ విభాగంలోని విద్యార్థులు గణిత ప్రతిభా ప్రదర్శనలు అబ్బురపరిచాయి. కిండర్ గార్డెన్ చిన్నారుల మ్యాథ్స్ యాక్టివిటీ, మేథమెటిక్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ బ్రెయిన్ బాక్స్ ఒలంపియాడ్, ఐఐటి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు బేసిక్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు బేసిక్ ఫౌండేషన్ వేస్తూ డిజిటల్ బోర్డు పద్ధతి ద్వారా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేస్తూ విద్యార్థులలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి పాల్గొని మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లో, క్విజ్ కాంపిటీషన్‌లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి విద్యార్థుల గణిత శాస్త్ర పరిజ్ఞానాన్ని ప్రశంసించారు. విద్యార్థుల ప్రదర్శనలను అందరినీ ఆకట్టుకున్నాయి.


రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ దస్తగిరిరెడ్డి


వీరారెడ్డిని పరామర్శిస్తున్న తిక్కారెడ్డి

అమర్‌నాథ్ రెడ్డి తండ్రిని

## తిక్కారెడ్డి పరామర్శ

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన టీడీపీ బీసీసెల్ నియోజకవర్గ అక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి తండ్రి వీరారెడ్డి అనారోగ్యంతో బాధ పడుతూ, హైద్రాబాదులో చికిత్స చేయించుకొని ఇంటికి రావడంతో శుక్రవారం టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి మాధవరం గ్రామానికి వెళ్ళి వీరారెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి అనారోగ్య విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నాగ వెంకటేష్, అమర్ నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, విజయ రామిరెడ్డి, సాయికుమార్ రెడ్డి, దిద్ది వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరిపై దాడి చేసిన వారిని

## అరెస్ట్ చేయాలి

**- ఏపీడబ్ల్యూజేయు**

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలో విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి విలేకరి శివ కేశవులపై దాడికి పాల్పడిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరులపై తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బేతంచెర్ల ప్రాత్రికేయులు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పాత బస్టాండులో ఏపీడబ్ల్యూజేయు జిల్లా సభ్యులు వెంకట రాముడు ఆధ్వర్యంలో జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ నిరసనతో ,రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్, సిఐటియు జిల్లా నాయకులు ఎల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు మద్దతుగా విలేకరులపై దాడి తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరుల పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విలేఖరులు వెంకటేశ్వర్లు గౌడ్, బండ రాముడు, సుబ్బరాయుడు,జోల్లు మద్దిలేటి వివిధ ప్రజా సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి


మాట్లాడుతున్న వేల్పుల గోపాల్

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ వేల్పుల గోపాల్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను శుక్రవారం మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేల్పులగోపాల్ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్క గ్రామానికి తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాల లక్ష్మణ్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్‌బి, కిసాన్‌మోర్చ కోశాధికారి భాస్కర్,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, యువ నాయకులు సూరన్న పాల్గొన్నారు.

## నేడు ఉత్తర ద్వార దర్శనం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని కాల్వ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకులు చంద్రుడు, లక్ష్మినారాయణ శర్మ తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అధికారం కోసం

# తోడు దొంగలు వస్తున్నారు.. జాగ్రత్త..!


మాట్లాడుతున్న ఎంపీ సంజీవకుమార్

(మొదటిపేజీ తరువాయి)

బస్సు యాత్రలో కార్యక్రమంలో భాగంగా జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి శుక్రవారం వారు మాట్లాడుతూ.. చ ంద్రబాబు నాయుడు హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. రైతులను, మహిళలను, నిరుద్యోగులను నిండా ముంచేశారని దుయ్యబట్టారు. రుణమాఫీలు అంటూ మోసం చేసి అధికారంలోనికి వచ్చి రాష్ట్ర ప్రజలను నట్టేటా ముంచారని ధ్వజమెత్తారు. ఇదంతా ప్రజలు గమనించి 2019లో వైకాపాను భారీ మెజార్టీతో గెలిపించడంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం అమలు చేసుకుంటు వచ్చిన ఘనత చాటుకున్నారన్నారు.



బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా సామాజిక న్యాయం చేపట్టారని గుర్తు చేశారు. సంక్షేమ-అభివృద్ధిని రెండు కళ్లుగా రాష్ట్రాన్ని చూపించిన నాయకుడు జగన్ అన్నారు. విద్య, వైద్యం కోసం ప్రభుత్వం ఎంతదాకనైనా ఖర్చు పెట్టేందుకు సిద్ధం ఉందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆరోగ్యశ్రీ కార్డుకు 25 లక్షల మేరా వైద్యం అందించేందుకు చర్యలతో పాటు విశ్రాంత సమయంలో కూడా ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు పోతున్నామని తెలిపారు. డ్వాక్రా అక్కచెల్లమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి చూపించడం జరగిందన్నారు. ప్రజలకు పెన్షన్లు 3 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. చేయూత, ఆసరా, అమ్మ ఒడి, విద్యా దీవెన వంటి పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వ వైకాపాదేనన్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని మోసపూరితంగా అమలు చేయలేని హామీలతో బాబు ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు వస్తున్నారని వారిని ప్రజలు ఆదరించే పరిస్థితులు ఎక్కడ కనపించడం లేదన్నారు. ఎంత మంది పాదయాత్రుల చేసిన ఒరిగేది ఏమీలేదని, పాదయాత్ర అన్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న ఒక్క రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికే సాధ్యం అవుతుందన్నారు. ప్రతి జిల్లాకు మల్టీస్పెషాల్టీ వైద్యశాలలతో పాటు ప్రతి గ్రామంలో ఫ్యామిలి డాక్టర్లును ఏర్పాట్లు చేయడం జరుగుతుంద న్నారు. గత పాలనకు ఈ పాలనకు పోల్చోకోవాలని, ప్రభుత్వం చేస్తున్న పథకాలకు ఆకర్షితు అయ్యారే తప్పా ఏ ఒక్కరూ ఉద్యమాల బాట పట్టలేదన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

కావున సామాజిక సాధికారతకు కట్టుబడివున్న వైకాపాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆదరించాలని కోరారు.

**- ఎమ్మిగనూరు నుండి ఎర్రకోటను అసెంబ్లీకు పంపండి**

ప్రజల మనిషిగా తన 54 ఏళ్ల రాజకీయ జీవితాన్ని గడిపిన పెద్దలు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డిని మరోసారి శాసన సభకు పంపాలని బీసీ సాధికారత బస్సు యాత్రకు విచ్చేసిన పార్టీ పెద్దలు ఎమ్మిగనూరు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు ప్రాంతాన్ని ప్రశాంతంగా, అభివృద్ధి పథంలో నడిపిన ఆయనకు అవకాశం ఇస్తే మరింతా అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు.

**- అంగన్‌వాడీల ఆందోళన**

తమ జీతాలు పెంచాలంటూ గత కొంత కాలంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ హెల్పర్లు, కార్యకర్తలు సామా జిక సాధికారిత బస్సు యాత్రకు విచ్చేసిన పెద్దల ముందు నిరసన గళం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలను ఆదుకోని ముఖ్యమంత్రి వైఎస్. జగన్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సుభాస్ చంద్రబోస్, వీరశైవలింగాయత్, కుర్ణి కార్పొరేషన్ల చైర్మన్లు వై. రుద్రగౌడ్, బుట్టా శారదమ్మ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ బి.ఆర్ బసిరెడ్డి, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్‌లతో పాటు పార్టీ నాయకులు రియాజ్ అహ్మద్, షబ్బీర్ అహ్మద్, నాగలదిన్నె అతావుల్లా, బుట్టా రంగయ్య, సునీల్ కుమార్, కొమ్ము రాజశేఖర్‌లతో పాటు పార్టీ కౌన్సిలర్లు, కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సభకు హాజరైన జనం దృశ్యం


బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రితో పాటు ఎమ్మెల్యే, ఎంపీలు,



సూర్య



# కర్నూలులో కార్పొరేట్ స్థాయి వైద్యం

**ప్రారంభించిన టీజీ వెంకటేష్**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూల్ నగరంలో అమ్మ అజిత్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏ.ఏ. హాస్పిటల్ ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు, యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అజిత్ కుమార్ చౌదరి ,మేనేజింగ్ డైరెక్టర్ వంశీలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను యువపారిశ్రామికవేత్త టీజీ భరత్ పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో ఆధునిక వసతులతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి డాక్టర్ అజిత్ కుమార్ చౌదరి ఏ ఏ హాస్పిటల్ను నగరంలో అందుబాటులోకి తీసుకువచ్చారని ప్రశంసించారు. వైద్యులను ప్రజలు కనిపించే దైవాలుగా భావిస్తారని వారుచేసేసేవలు వెలకట్టలేనివని అన్నారు. మన దేశంలో కూడా మనిషి జీవన కాలం అమెరికా స్థాయికి పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు వైద్యుల సేవలతో పాటు మంచి అలవాట్లతో ప్రతి ఒకరు జీవనం సాగించాలని సూచించారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ఇన్సూరెన్స్ చెల్లిస్తున్నందున ప్రజలు చికిత్స కోసం కార్పొరేట్ హాస్పిటల్ పైఆసక్తికనపరుస్తున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అజిత్ కుమార్ చౌదరి మేనేజింగ్ డైరెక్టర్ వంశీలత మాట్లాడుతూ తమ హాస్పిటల్ మొత్తం 75 పడకలతో ఏర్పాటు చేశామని ,ఇందులో 30 పడకలను కేవలం ఐసీయూ విభాగానికి కేటాయించామని చెప్పారు. తమ హాస్పిటల్లో అన్ని రకాల వ్యాధులకుఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన చికిత్సను తక్కువ ఖర్చుతో అందిస్తామని చెప్పారు. తమ వైద్యశాలలో మ్యూజిక్ థెరపీ నీ కూడా ప్రారంభించామని వివరించారు.అనంతరం కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నరాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంప తులను, యువనేత టీజీ భరత్ను శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.



ప్రారంభిస్తున్న టీజీ వెంకటేష్ దంపతులు



ప్రారంభిస్తున్న టీజీ భరత్

# పేదలందరిని ఆదుకున్న సీఎం జగన్

★ సచివాలయ వ్యవస్థతో ఇళ్ల వద్దకు చేరిన పథకాలు

★ బాబులా దళారీ వ్యవస్థను ప్రోత్సహించ లేదు ★ మంత్రి మేరుగు నాగార్జున

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో పేదల అందరిన్ని ఆదుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి అని, కరోనా సమయంలో కూడా ఆకలి కేకలు తీర్చారని, ఆరోగ్య పరంగా అందరిని ఆదుకున్నారని మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి లక్ష 20 వేల ఉద్యోగాలు ఇవ్వడమే కాక పేద ప్రజలకు సంక్షేమ పథకాలు గడప వద్దకు అందించేందుకు వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి మెరుగైన సేవలు అందిస్తూ దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించారన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలు నిలువన దోచుకొని ప్రభుత్వ పథకాలు అందిస్తే, వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తూ వచ్చామన్నారు. ఐదేళ్ల పాలనలో 2.20లక్షల కోట్లు సంక్షేమానికి అందించిన ప్రభుత్వం మాది అన్నారు. ఇలాంటి పాలన మరోసారి అందించేందుకు మన జగనన్నను 2024లో కూడా సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూన్న మంత్రి

# కుల,మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తాం

**– కర్నూలు టీడీపీ ఇన్ఛార్జీ టీజీ భరత్**

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి :** కుల, మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి టీజీ భరత్ అన్నారు. నగరంలోని రోజా వీధిలో 47, 48,49వవార్డులప్రజలతో క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ ఆరాధన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రజలందరి మధ్య కేక్ కట్ చేసి అనంతరం క్యాండిల్స్ వెలిగించి ముందస్తు క్రిస్మస్ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. గత ఏడాది ఇక్కడే క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని, అప్పుడు కొన్ని కారణాల వల్ల స్థానిక నాయకుడు, తమ కుటుంబ సభ్యుడు దేవా తమ వర్గంలో లేరన్నారు. ఇప్పుడు దేవాతో కలిసి ప్రజలందరి మధ్య మరింత వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తమ నుంచి వెళ్లిపోయిన దేవా మళ్లీ మేమేంటో తెలుసుకొని స్వప్రజయోనాలు ఆశించకుండా మా దగ్గరకు తిరిగి వచ్చారన్నారు. ఇతరులకు, టీజీ కుటుంబానికి ఉన్న తేడా ఏంటో ఆయన తెలుసుకున్నారన్నారు. తాను ఏ దేవుడి దగ్గరకు వెళ్లినా తనతోపాటు ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటానన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కర్నూలుకు పరిశ్రమలు తీసుకవచ్చి ఇక్కడి యువతకు ఉద్యోగాలతోపాటు ప్రజలకు ఉపాధి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కార్యక్రమానికి తరలివచ్చిన 2వేలమందికి భోజనాలు పెట్టారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మన్సూర్అలీఖాన్, దేవా, భాస్యర్, శ్యామ్, విక్రమ్, సురేంద్ర, దీవన్న, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



క్యాండిల్ లైటింగ్ వేడుకల్లో టీజీ భరత్

# మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి గోడ పత్రిక విడుదల

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాపై మొదటి సంతకం
- రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ మరియు పంటకు మద్దతు కల్పిస్తాం
- వంట గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే ఇస్తాం
- పార్లమెంట్లో జరిగిన ఘటనపై న్యాయ విచారణ జరపాలి
- ఎంపీలపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలి
- నంద్యాల డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ భవనంలో నంద్యాల డిసిసి అధ్వర్యంలో మార్పు కావాలికాంగ్రెస్ రావాలి గోడపత్రిక విడుదల విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి సామాన్యులకు అండా రాహుల్ గాంధీ సామాన్యులుగా ఇంటింటికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.పార్లమెంట్లో పొగబాంబులు వేసిన ఆగంతకులపై న్యాయ విచారణ చేయాలని మోదీ ప్రభుత్వం ఇంత నిరంకుశత్వంగా వ్యవహరించడం సరికాదని, ఇండియా కూటమికి చెందిన 150 మంది ఎంపీలను అక్రమంగా సస్పెండ్ చేసి నల్లచట్టాలను ఆమోదించడం చాలా సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. పార్లమెంట్లో జరిగిన ఘటనకు సంబంధించిన విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చుమంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీసారు.పార్లమెంట్లోకి ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులు బీజేపీ ఎంపీ ఇచ్చిన పాస్తోనే వచ్చారని విచారణ చేస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని డిమాండ్ చేసారు.150 మంది ఎంపీలను ఈ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూంటే వారిని సస్పెండ్ చేసి నల్ల చట్టాలన ఆమోదింపచేసుకోవడం ప్రజాస్వామ్యానికి తీరని ద్రోహం చేయడమే అన్నారు.వారందరిపై తక్షణం సస్పెన్షన్ ఎత్తివేయడంతో పాటు అందరి సమక్షంలో మళ్లీ చట్టాలపై బిల్లులు ప్రవేశ పెట్టి చర్చించిన తరువాతనే ఆమోదించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో మోదీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వైపిపి, టీడీపీ, జనసేన పార్టీల వైఖరిని కూడా ప్రజలందరూ గమనించాలని కోరారు. మోదీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే వరకు దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తెస్తామని స్పష్టం చేసారు. కాంగ్రెస్ కేంద్రం రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ మరియు పంటలకు మద్ద ధర కల్పిస్తామని,ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదాపై మొదటి సంతకం చేస్తామని వంటగ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకే ఇస్తామని రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని,నంద్యాల పార్లమెంట్లో ఉన్న సిద్దేశ్వరం, అలుగు సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామని, రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతాలయ్యా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్రావు, నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు ఫరూఖ్, జిల్లా ఉపాధ్యక్షులు కరాటే బాలకృష్ణ, నంద్యాల పార్లమెంట్ మహిళ నాయకురాలు ప్రియాంక, జిల్లా ట్రెజరీ ప్రసాద్ ,జిల్లా కార్యదర్శి సిరివెళ్ళ రఫీ, రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లక్ష్మన్న, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినెటర్ యాదవ్ సంజీవ కుమార్, ఖాదర్, మిగతా నాయకులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

**వెల్దుర్తి, మేజర్న్యూస్ః** పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ నిర్వహకులు శుక్రవారం ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్శర్మ ఆద్వర్యంలో స్వామి వారికి వేకుజామున అభిషేకం, ఉత్తర ద్వార దర్శనం, స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన సుదర్శన్రెడ్డి, ఉపాధ్యక్షులు గోపినాథ్నాయుడు, కార్యదర్శి చిరం జీవి, ఉప కార్యదర్శి మదులు ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవ కార్యక్ర మం ఉంటుందని వారు పేర్కొన్నారు.



ముస్తాభౌతున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారు

# హక్కులతోపాటు బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి :** సమాజంలో ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగదారుల హక్కులతోపాటు బాధ్యతల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జేసీ నారపురెడ్డి మౌర్య అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ వినియోగదారుల వారోత్సవాలను వారంరోజులపాటు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ వ్యాపారాలో జరిగే లాభాలను, మోసాలను కూడా విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు తీసుకొని జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. సమాజంలోప్రతి వినియోగదారులు తన హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా వినియోగదారుల కమిషనర్ సభ్యులు నారాయణరెడ్డి, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి కార్యదర్శి శివమోహనరెడ్డి, డీఎస్ఓ కేవీఎస్ఎం ప్రసాద్లు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం వినియోగదారుల హక్కుల చట్టం మీద జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపోటీల్లో గెలుపొందిన 39మంది విజేతలకు బహుమతులు అందజేశారు.వినియోగదారుల సంఘం సభ్యులు, సహాయ పౌరసరఫరాల అధికారి ఆచార్యులు, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలు, పౌరసరఫరాల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదోని సబ్ రిజిస్ట్రార్ను కలిసిన ఆర్టీఓ

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతన సబ్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన శివ నారాయణ్ శర్మను శుక్రవారం ఆదోని ఆర్టీవో నాగేంద్ర, ఎంవీఐ (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్)శశిరదీప్తి, ఏఎంవీఐ సుధాకర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సబ్ కలెక్టర్ కు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.



ఆదోని సబ్ కలెక్టర్తో ఆర్టీవో, బృందం